క్లుప్తంగా...

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా.13, నల్లవంకాయ 45, పొడుగు వంకాయ 28, బెండకాయ 28, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 40, క్యాప్సికమ్ 55, పచ్చ కాకర 35, పందిరి బీర 23, క్యాబేజీ 16, క్యారెట్ 33, దొండ 28, గుండుబీన్స్ 70, గింజ చిక్కుడు 65, గోకరకాయ 23, కీర 25, దోసకాయ 15, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 28, ఆలుగడ్డ 21, చామగడ్డ 40, మొరంగడ్డ 28, కందగడ్డ 50, సొరకాయ 13, పొట్లకాయ 13, అరటికాయ 9, మునగకాయ 3–4, ముల్లంగి 4–6. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో ఈ నెల 15 నుంచి దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని, ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి అలంకారాన్ని దర్శించుకోవచ్చన్నారు. ఈ ఏడాది సేలం నుంచి వచ్చిన కళాకారులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించినట్లు తెలిపారు. 15వ తేదీ ఉదయం అభిషేకం, నవరాత్రి పూజలు, విఘ్నేశ్వర పూజలు, సాయంత్రం బాలత్రిపుర సుందరీదేవి, 16న గాయత్రీదేవి, 17న రాజరాజేశ్వరీదేవి, 18న అన్నపూర్ణదేవి, 19న గజలక్ష్మీదేవి, 20న సరస్వతీదేవి, 21న మహిషాసురమర్ధిని, 22న దుర్గాదేవి, 23న మహకాళిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇస్తారన్నారు. 20న సరస్వతీ దేవి అలంకారం సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎఫ్ మాజీ జాతీయ నేత బీజేపీలో చేరిక

ఉస్మానియా యూనివర్సిటీ: మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎంఎస్‌ఎఫ్) మాజీ జాతీయ అధ్యక్షుడు, విద్యార్థి జేఏసీ చైర్మన్ రుద్రవరం లింగస్వామి బీజేపీలో చేరారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తదితరుల సమక్షంలో పార్టీలో చేరారు. బీజేపీతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు


బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్: బ్రాహ్మణ బస్తీలోని శ్రీ ఉజ్జయినీ హైస్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సామల హేమ స్కూల్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక అని, పువ్వులను కొలిచే గొప్ప సాంప్రదాయం మనది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ, తెలంగాణ ఇరిగేషన్ చైర్మన్ వేణుగోపాల చారి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్, స్కూల్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ కాలేజీలో ఘనంగా సాంస్కృతిక దినోత్సవం


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

పద్మారావునగర్: సికింద్రాబాద్ పద్మారావునగర్ ఎస్పీ కాలేజీలో శుక్రవారం ఫరస్ఫర్ పేరిట ట్రెడిషనల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు హాజరై సందడి చేశారు. విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక, కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోరాదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమరనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకం..నిష్పాక్షికం..

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- అన్ని పార్టీలకు సమన్యాయం
- అక్రమాలపై నేరుగా ఫిర్యాదు చేయొచ్చు
- 'సీ విజిల్'ను సద్వినియోగం చేసుకోవాలి

సనత్‌నగర్: అన్ని రాజకీయ పార్టీలు తమకు సమానమేనని, ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని సనత్‌నగర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కిషన్‌రావు తెలిపారు. ఇప్పటికే రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై ఎన్నికల నియామావళిపై స్పష్టంగా వివరించామన్నారు. ఎన్నికల ప్రచారంలో చేయాల్సినవి, చేయకూడని అంశాలతో పొందుపర్చిన పత్రాలను వారికి అందజేసినట్లు తెలిపారు. రాజకీయ నేతల కదలికలపై పూర్తి స్థాయి నిఘా ఉంచేలా తమ బృందాలు రంగంలోకి దిగాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో రాజకీయ నాయకులు అనుసరించాల్సిన విధానాలు, నిఘా బృందాల విధి విధానాలు, తీసుకుంటున్న చర్యలపై రిటర్నింగ్ అధికారి కిషన్‌రావ్‌తో 'సాక్షి' ఇంటర్వ్యూ..

సాక్షి: ఎన్నికల నియామావళి అమలుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఆర్వో: కోడ్ అమల్లోకి వచ్చిన 24 గంటల్లోనే బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ పార్టీలకు చెందిన పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లను తొలగించాం. 48 గంటల్లో ప్రైవేటు భవనాలకు ఏర్పాటుచేసిన రాజకీయ నేతల పోస్టర్లను కూడా తీసివేయించాం. అయితే ఒకవేళ ప్రైవేటు భవన యజమానులు సమ్మతించినట్లుగా మాకు లేఖ అందజేస్తే అలాంటి ప్రచార పోస్టర్లను తొలగించం.

సాక్షి: నియమావళి అమలకు ఏయే బృందాలు పనిచేస్తున్నాయి?

ఆర్వో: ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 6 టీమ్‌లు, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్‌లు 6, వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు 2, వీడియో వ్యూయింగ్ టీమ్‌లు 1, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్‌లు 2 ఎన్నికలు ముగిసే వరకు నిరంతరాయంగా విధులు నిర్వర్తిస్తాయి. ఒక్కో బృందంలో 4 నుంచి 6 మంది వరకు ఉంటారు. ఇలా మొత్తం 150 మంది వరకు విధి నిర్వహణలో ఉంటారు.


సనత్‌నగర్ రిటర్నింగ్ అధికారి కిషన్‌రావు..

సాక్షి: ఆయా బృందాల పనితీరు ఎలా ఉండబోతుంది?

ఆర్వో: షిఫ్టుల వద్దతిలో ఫ్లయింగ్ స్క్వాడ్ నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ రాజకీయ నేతలు కోడ్ పాటిస్తున్నారా లేదా? అని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. సరిహద్దుల్లో చెక్‌పోస్టుల వద్ద స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు నిఘా ఉంచుతారు. వీరు నిబంధనలకు మించి నగదు తరలింపుపై దృష్టి సారిస్తారు. రాజకీయ నేతల ప్రచార సరళి, సమావేశాలు, ర్యాలీలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు వీడియో తీసి ఎన్నికల అధికారులకు పంపించే విధులను వీడియో సర్వైలెన్స్ టీమ్ చూసుకుంటుంది. ఆయా వీడియోల ఆధారంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనను గుర్తించే పనిలో వీడియో వ్యూయింగ్ టీమ్ నిమగ్నమై ఉంటుంది. అలాగే నియోజకవర్గంలో బ్యానర్లు, వాల్‌పోస్టర్లు లేకుండా చేయడంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్‌ది ప్రధానపాత్ర.

సాక్షి: ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు తీసుకోవడం ఎలా ?

ఆర్వో: పార్టీల నేతలు మా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండానే 'సువిధ' యాప్ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆయా దరఖాస్తులను మొదట ఏసీపీ పరిశీలించి సంబంధిత ఎస్‌హెచ్‌ఓకు పంపుతారు. ఆయన అన్ని కోణాల్లో పరిశీలించి అనుమతి ఇవ్వవచ్చని నిర్ధారించాక మళ్లీ యాప్ లోనే ఏసీపీకి పంపిస్తారు. అక్కడి నుంచి ఆర్వోకు వస్తుంది. ఆర్వో ఆమోద ముద్ర వేశాక యాప్‌లోనే అనుమతి పత్రాన్ని ఉంచుతారు. రాజకీయ నాయకులు ఆ పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఒకవేళ ఒకే సమయంలో, ఒకే ప్రాంతంలో రెండు అంతకంటే పార్టీలు ర్యాలీలు నిర్వహించేలా దరఖాస్తులు వచ్చాయంటే ముందుగా ఎవరు దరఖాస్తు చేసుకున్నారో వారికి ఇవ్వడం జరుగుతుంది. మిగతా వారికి వేరే సమయం కేటాయిస్తాం.

సాక్షి: ఓటు హక్కు నమోదు చేసుకునే అవకాశం ఉందా?

ఆర్వో: 18 ఏళ్లు నిండి కొత్తగా ఓటరు నమోదు చేసుకునేవారు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే ఓటరు జాబితాలో తమ పేర్లు మరోసారి పరిశీలించుకోవాలి.

సాక్షి: అభ్యర్థుల వ్యయం గణన ఎప్పటి నుంచి మొదలవుతుంది?

ఆర్వో: అభ్యర్థుల ఎన్నికల వ్యయం రూ.40 లక్షలు. ఇందుకోసం ప్రత్యేక అకౌంట్ తెరవాల్సి ఉంటుంది. నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థుల వ్యయ గణన మొదలవుతుంది. అప్పటివరకు చేసే కార్యక్రమాల వ్యయం పార్టీ అకౌంట్‌లో లెక్కిస్తారు.

సాక్షి: స్థానికంగా ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలంటే ఎలా?

ఆర్వో: డబ్బు పంపిణీ, ఇతరత్రా ఫిర్యాదులపై సీ విజిల్ (సీవీజీఐఎల్) యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

తనిఖీల పేరుతో వేధిస్తున్నారు


మాట్లాడుతున్న మంత్రి తలసాని

- జ్యువెలరీ షాప్‌ల యజమానుల ఆందోళన..
- దుకాణాలు బంద్ చేసి నిరసన...
- వ్యాపారులను వేధించడం తగదు: మంత్రి తలసాని

బన్సీలాల్‌పేట్: ఎన్నికల నిబంధనల పేరుతో పోలీసులు తమను వేధింపులకు గురి చేస్తున్నారంటూ సికింద్రాబాద్ మోండా పాట్ మార్కెట్ జువెలరీ యజమానులు శుక్రవారం ఆందోళనకు దిగారు. షాపులు మూసివేసి షాపుల ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యాపార వ్యవహారాల్లో భాగంగా తమ పనివాళ్లు ఒక షాపు నుంచి మరో షాప్‌నకు ...అదే విధంగా బంగారం ధర్మకాంట వేయడానికి తీసుకెళ్తున్నా పోలీసులు మాటువేసి పట్టుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని అడిగితే ఎన్నికల నిబంధనలు అంటూ చెబుతున్నారన్నారు. గురువారం ఇదే తరహాలో పట్టుకున్న బంగారం కోసం పోలీసులకు రూ. 20వేలు చెల్లించామని వ్యాపారులు వాపోయారు.

వ్యాపారులను వేధించొద్దు:

ఎన్నికల నిబంధనల పేరిట వ్యాపారులను వేధించరాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీసులకు సూచించారు. పాట్ మార్కెట్ లో వ్యాపారులు ఆందోళన చేస్తున్నారనే సమాచారంతో అక్కడికి చేరుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని ఉద్దేశించి మాట్లాడారు. వ్యాపారులను ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్న పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల నియామళి పేరిట వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని హితవు పలికారు. ఈ విషయమై తాను ఉన్నతాధికారులతో మాట్లాడుతానని తెలిపారు.

ఓయూ లేడీస్ హాస్టల్ మెస్ మూసివేత


ఓయూలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థినులు

ఉస్మానియా యూనివర్సిటీ: దసరా సెలవుల కారణంగా ఓయూ క్యాంపస్‌లోని పీహెచ్‌డీ లేడీస్ హాస్టల్స్ మెస్‌ను శుక్రవారం మూసివేశారు. ఇందుకు నిరసనగా విద్యార్థినులు హాస్టల్ ఎదుట రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌డీ పరిశోధనలు, వివిధ పరీక్షలు ఉన్నందున మెస్‌లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళన కారణంగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఓయూ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

బైక్ దొంగ అరెస్ట్

రసూల్‌పురా: ద్విచక్ర వాహన దొంగను సీసీఎస్, ప్రత్యేక జోనల్ క్రైమ్ టీమ్ అదుపులోకి తీసుకుని బొల్లారం పోలీసులకు అప్పగించారు. సీఐ శ్రీనివాస్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కౌకూర్‌కు చెందిన ఎస్‌కే. జహంగీర్ ఓ బైక్‌ను దొంగిలించి రాంకోఠిలో విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జహంగీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బైక్ స్వాధీనం చేసుకుని బొల్లారం పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బిజినెస్ దాండియా ఈవెంట్‌లకు రంగం సిద్ధం

- ఓల్డ్ గ్రాంట్ బంగళాల్లో ఏర్పాటుకు సన్నాహాలు
- కుదరదంటున్న రక్షణ శాఖ అధికారులు
- నోటీసులు జారీ చేస్తామని స్పష్టీకరణ


కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం

కంటోన్మెంట్: రక్షణ శాఖ పరిధిలోని ఓల్డ్ గ్రాంట్ బంగళాల్లో అక్రమ వ్యాపారాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. దసరా శరన్నవ రాత్రులను పురస్కరించుకుని కంటోన్మెంట్‌లోని పలు బంగళాల్లో భారీ స్థాయిలో దాండియా ఉత్సవాలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే పెద్ద సంఖ్యలో టికెట్‌లు కూడా విక్రయించారు. అయితే రక్షణ శాఖ నిబంధనల మేరకు బీ–3 కేటగిరికి చెందిన రక్షణ స్థలాల్లో కమర్షియల్ ఈవెంట్‌లు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వరు. ఇదే కారణంతో కొన్నేళ్ల క్రితమే నిర్వాహకులకు నోటీసులు ఇవ్వడంతో కంటోన్మెంట్‌లో దాండియా ఉత్సవాలు నిలిచిపోయాయి. పలు బంగళాల యజమానులకు న్యూసెన్స్ నోటీసులు జారీ చేశారు. తాజాగా కరోనా అనంతరం గతేడాది నుంచి మళ్లీ దాండియా ఉత్సవాలు మొదలయ్యాయి. అయితే గతేడాది ఓ బంగళాలో కొనసాగుతున్న ఉత్సవాలను బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కేశవరెడ్డితో పాటు స్థానికులు అడ్డుకున్నారు. తాజాగా బోయిన్‌పల్లి, బాలంరాయి, సిఖ్ విలేజ్‌లోని మూడు ఓల్డ్ గ్రాంట్ బంగళాల్లో దాండియా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారులు నోటీసులు చేశారు. అనుమతి లేకుండా కమర్షియల్ ఈవెంట్‌లు నిర్వహించే వారికి నోటీసులు జారీ చేస్తామని సికింద్రాబాద్ సర్కిల్ డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్ భూపతి రోహిత్ పేర్కొన్నారు. త్వరలోనే కంటోన్మెంట్ పరిధిలోని ఓల్డ్ గ్రాంట్ బంగళాల్లో అక్రమ వ్యాపారాలను పూర్తిస్థాయిలో నిలిపివేయిస్తామని ఆయన స్పష్టం చేశారు.

కంటోన్మెంట్ టికెట్ మాదిగలకు కేటాయించాలి


మాట్లాడుతున్న ఇటుక శ్రీ కిషన్

రసూల్‌పురా: కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వు స్థానాన్ని మాదిగలకే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ కన్వీనర్ ఇటుక శ్రీ కిషన్ మాదిగ అన్నారు.శుక్రవారం ఆయన బాలంరాయిలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందితకు కేటాయించిన నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీలు కూడా టికెట్ కేటాయించే విషయంలో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనాభా పరంగా అధికంగా ఉన్న మాదిగలకు ప్రధాన పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. మాదిగలకు అన్యాయం చేస్తే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో దళితబంధు పథకం అమలులో సైతం మాదిగలకు అన్యాయం జరిగిందని మాలలకే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. త్వరలో నియోజకవర్గంలో పార్టీల కతీతంగా మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

జెక్‌కాలనీలో నేటి నుంచి బతుకమ్మ ఉత్సవాలు

- 22 వరకు రోజుకో రోడ్డులో నిర్వహణ..
- ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

సనత్‌నగర్: తెలంగాణ సంప్రదాయ ప్రతీక బతుకమ్మ వేడుకలను జెక్‌కాలనీలో ఘనంగా నిర్వహించనున్నట్లు బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 14 నుంచి 22వ వరకు రోజుకో రోడ్డులో అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవాల్లో కాలనీ మహిళలందరూ భాగస్వాములు కావాలని కోరారు. జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చింతిరెడ్డి ప్రభతో కలిసి కమిటీ ప్రధాన కార్యదర్శి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ శుక్రవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వివరాలు వెల్లడించారు. మొదటి రోజు శనివారం కాలనీ రెండో వీధిలోని అనంతరెడ్డి బంగ్లా వద్ద, 15న నార్త్ స్ట్రీట్‌లోని వనమాల రెసిడెన్సీ, 16న సౌత్ రోడ్డులోని వైష్ణవి సన్‌రైజ్ అపార్ట్‌మెంట్, 17న రోడ్డునెంబర్–1లోని ఎస్‌వీఎస్‌ఎస్ అపార్ట్‌మెంట్, 18న మూడో రోడ్డులోని గోల్డెన్ గ్లాజెమ్ అపార్ట్‌మెంట్, 20న గాంధీ విగ్రహం సమీపంలోని వాసవీ సెంట్రల్ కోర్టు, 22న ఆదివారం సాయంత్రం 6 గంటలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద బతుకమ్మ చౌరస్తాలో సద్దుల బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తామన్నారు. ఆ రోజు సంప్రదాయ బద్ధంగా ప్రకృతి పూలతో పేర్చిన అందమైన బతుకమ్మలను ఎంపిక చేసి మహిళలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన వారికి పట్టు చీరలు, పాల్గొన్నవారికి ప్రత్యేక బహుమతులను అందజేస్తామన్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులు వీరే..

ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శిగా అన్నపూర్ణ, ఉపాధ్యక్షులుగా ఆదిలక్ష్మీదేవి, కేవీ రమణమ్మ, భాగ్యలత, విజయలక్ష్మీ, వాణి తదితరులతో పాటు సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మరికొందరు సభ్యులు నియమితులయ్యారు.

ఓయూ న్యాయకళాశాలలో ఘనంగా ట్రెడిషనల్ డే

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ న్యాయకళాశాలలో ట్రెడిషనల్ డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. అధ్యాపకులతో కలసి ఆటపాటలతో బతుకమ్మను నిర్వహించారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం


బీఆర్ఎస్‌లో చేరిన సుప్రభాత్‌నగర్‌కు చెందిన యువకులు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం కైవసం చేసుకుని హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మాజీ కార్పొరేటర్ ఎస్.శేషుకుమారి ఆధ్వర్యంలో అమీర్‌పేట డివిజన్ సుప్రభాత్‌నగర్‌కు చెందిన రాజేష్, హరీష్ నాయకత్వంలో పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిచిందన్నారు. కేసీఆర్ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో కిరణ్‌కుమార్, శ్రీనివాసనాయుడు, వర్మ, మోహన్, ఆది కేశవనాయుడు, శ్రవణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో అశోక్ యాదవ్, సంతోష్, జిత్తు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దు..

ఎన్నికల నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులను గురిచేయడం సరికాదని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయడంలో తప్పు లేదని, నిబంధనల పేరు చెప్పి వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. నగరానికి చెందిన స్వర్ణకారులే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడి జ్యువెలరీ వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారి పట్ల నిబంధనల వంకతో అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వారు ఆందోళనకు గురవుతున్నారన్నారు. వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

లాస్యను భారీ మెజార్టీతో గెలిపించాలి


మంత్రి తలసానితో సమావేశమైన లాస్య నందిత

- మంత్రి తలసాని
- నియోజకవర్గ ముఖ్య నేతలకు దిశా నిర్దేశం

కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ గా మంత్రి తలసానిని ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం బోర్డు మాజీ సభ్యులు, ఇతర ముఖ్య నేతలతో కలిసి లాస్య నందిత మంత్రిని వెస్ట్ మారేడ్ పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎంతోకృషి చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విశేష సేవలు అందించారని కొనియాడారు. సాయన్న సేవలకు గుర్తింపు గా ఆయన కుమార్తె లాస్య నందితకు ముఖ్యమంత్రి, పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారని చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గం అత్యధిక శాతం ఆర్మీ పరిధిలో ఉన్నప్పటికీ సాయన్న ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. లాస్య నందిత విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్ రూమ్ ఏర్పాటు, పాదయాత్రలు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధించి కార్యాచరణను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. శనివారం పార్టీ ముఖ్య నేతలతో మరోసారి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

లాస్య గెలుపు ఖాయం..

ప్రజలందరి దీవెనలతో లాస్య నందిత గెలుపు తథ్యమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గులాబీ శ్రేణులంతా సమష్టి కృషి చేసి, లాస్య నందితను గెలిపించుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ, శ్యాంకుమార్, లోకనాథం, సీనియర్ నాయకులు నివేదిత, ఆకుల హరికృష్ణ టీఎస్ శ్రీనివాస్, సంతోష్ యాదవ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు హామీలపై కాంగ్రెస్ ప్రచారం

చిలకలగూడ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ డేటా అండ్ టెక్నాలజీ జాతీయ సమన్వయకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీపక్‌జాన్ మెట్టుగూడ డివిజన్ చింతబావిలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. టీపీసీసీ ప్రకటించిన ఆరు హామీలపై స్థానికులకు అవగాహన కల్పించి, ఆయా హామీలను అమలు చేస్తే ప్రజలకు ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణతోపాటు సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్, శేఖర్, బషీర్, రజనీ కాంత్, షరీఫ్, అజీజ్, మెహమూద్, నజీర్, ఇలియాస్‌లతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మార్పు సాధ్యం


ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నీలిమ

బన్సీలాల్‌పేట్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు వస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ అన్నారు. బన్సీలాల్‌పేట డివిజన్, న్యూ బోయిగూడ బస్తీలో శుక్రవారం ఆరు గ్యారెంటీపై ఇంటింటికి అభయ హస్తం పేరుతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

కంటోన్మెంట్‌లో బీజేపీ గెలుపు ఖాయం


ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో పాల్గొన్న సుష్మిత తదితరులు

రసూల్‌పురా: అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని పార్టీ నాయకురాలు సుష్మిత శంకర్రావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని బాలంరాయిలో ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో భాగంగా ఆమె మహిళలకు బొట్టు పెడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ వివక్ష కారణంగా కంటోన్మెంట్‌లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఎనిమిది మంది బోర్డు సభ్యులు అధికార పార్టీలో ఉన్నప్పటికి ప్రజా సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బీజేపీ కోర్టును ఆశ్రయించడంతో గత్యంతరం లేక ఉచిత మంచినీటి పథకం, టీపీటీ చార్జీలు విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కనకరాజు దయానంద్, మహిళా నాయకులు భాగ్యలక్ష్మి, అనురాధ, వినోద, రేఖ, ఓం ప్రకాష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా.13, నల్లవంకాయ 45, పొడుగు వంకాయ 28, బెండకాయ 28, పచ్చి మిర్చి 35, బజ్జీమిర్చి 40, క్యాప్సికమ్ 55, పచ్చ కాకర 35, పందిరి బీర 23, క్యాబేజీ 16, క్యారెట్ 33, దొండ 28, గుండుబీన్స్ 70, గింజ చిక్కుడు 65, గోకరకాయ 23, కీర 25, దోసకాయ 15, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 28, ఆలుగడ్డ 21, చామగడ్డ 40, మొరంగడ్డ 28, కందగడ్డ 50, సొరకాయ 13, పొట్లకాయ 13, అరటికాయ 9, మునగకాయ 3–4, ముల్లంగి 4–6. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో ఈ నెల 15 నుంచి దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని, ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి అలంకారాన్ని దర్శించుకోవచ్చన్నారు. ఈ ఏడాది సేలం నుంచి వచ్చిన కళాకారులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించినట్లు తెలిపారు. 15వ తేదీ ఉదయం అభిషేకం, నవరాత్రి పూజలు, విఘ్నేశ్వర పూజలు, సాయంత్రం బాలత్రిపుర సుందరీదేవి, 16న గాయత్రీదేవి, 17న రాజరాజేశ్వరీదేవి, 18న అన్నపూర్ణదేవి, 19న గజలక్ష్మిదేవి, 20న సరస్వతీదేవి, 21న మహిషాసురమర్ధిని, 22న దుర్గాదేవి, 23న మహకాళిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇస్తారన్నారు. 20న సరస్వతీ దేవి అలంకారం సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ నేత బీజేపీలో చేరిక

ఉస్మానియా యూనివర్సిటీ: మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మాజీ జాతీయ అధ్యక్షుడు, విద్యార్థి జేఏసీ చైర్మన్ రుద్రవరం లింగస్వామి బీజేపీలో చేరారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తదితరుల సమక్షంలో పార్టీలో చేరారు. బీజేపీతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్: బ్రాహ్మణ బస్తీలోని శ్రీ ఉజ్జయినీ హైస్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సామల హేమ స్కూల్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక అని, పువ్వులను కొలిచే గొప్ప సాంప్రదాయం మనది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ, తెలంగాణ ఇరిగేషన్ చైర్మన్ వేణుగోపాల చారి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్, స్కూల్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ కాలేజీలో ఘనంగా సాంస్కృతిక దినోత్సవం



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

పద్మారావునగర్: సికింద్రాబాద్ పద్మారావునగర్ ఎస్పీ కాలేజీలో శుక్రవారం ఫరస్‌ఫర్ పేరిట ట్రెడిషనల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు హాజరై సందడి చేశారు. విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక, కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోరాదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమరనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకం..నిష్పాక్షికం..

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- అన్ని పార్టీలకు సమన్యాయం
- అక్రమాలపై నేరుగా ఫిర్యాదు చేయొచ్చు
- 'సీ విజిల్'ను సద్వినియోగం చేసుకోవాలి

సనత్‌నగర్: అన్ని రాజకీయ పార్టీలు తమకు సమానమేనని, ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని సనత్‌నగర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కిషన్‌రావు తెలిపారు. ఇప్పటికే రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై ఎన్నికల నియామావళిపై స్పష్టంగా వివరించామన్నారు. ఎన్నికల ప్రచారంలో చేయాల్సినవి, చేయకూడని అంశాలతో పొందుపర్చిన పత్రాలను వారికి అందజేసినట్లు తెలిపారు. రాజకీయ నేతల కదలికలపై పూర్తి స్థాయి నిఘా ఉంచేలా తమ బృందాలు రంగంలోకి దిగాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో రాజకీయ నాయకులు అనుసరించాల్సిన విధానాలు, నిఘా బృందాల విధివిధానాలు, తీసుకుంటున్న చర్యలపై రిటర్నింగ్ అధికారి కిషన్‌రావ్‌తో 'సాక్షి' ఇంటర్వ్యూ..

సాక్షి: ఎన్నికల నియామావళి అమలుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఆర్వో: కోడ్ అమల్లోకి వచ్చిన 24 గంటల్లోనే బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ పార్టీలకు చెందిన పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లను తొలగించాం. 48 గంటల్లో ప్రైవేటు భవనాలకు ఏర్పాటుచేసిన రాజకీయ నేతల పోస్టర్లను కూడా తీసివేయించాం. అయితే ఒకవేళ ప్రైవేటు భవన యజమానులు సమ్మతించినట్లుగా మాకు లేఖ అందజేస్తే అలాంటి ప్రచార పోస్టర్లను తొలగించం.

సాక్షి: నియమావళి అమలకు ఏయే బృందాలు పనిచేస్తున్నాయి?

ఆర్వో: ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 6 టీమ్‌లు, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్‌లు 6, వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు 2, వీడియో వ్యూయింగ్ టీమ్‌లు 1, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్‌లు 2 ఎన్నికలు ముగిసే వరకు నిరంతరాయంగా విధులు నిర్వర్తిస్తాయి. ఒక్కో బృందంలో 4 నుంచి 6 మంది వరకు ఉంటారు. ఇలా మొత్తం 150 మంది వరకు విధి నిర్వహణలో ఉంటారు.



సనత్‌నగర్ రిటర్నింగ్ అధికారి కిషన్‌రావు..

సాక్షి: ఆయా బృందాల పనితీరు ఎలా ఉండబోతుంది?

ఆర్వో: షిఫ్టుల పద్ధతిలో ఫ్లయింగ్ స్క్వాడ్ నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ రాజకీయ నేతలు కోడ్ పాటిస్తున్నారా లేదా? అని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. సరిహద్దుల్లో చెక్‌పోస్టుల వద్ద స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు నిఘా ఉంచుతారు. వీరు నిబంధనలకు మించి నగదు తరలింపుపై దృష్టి సారిస్తారు. రాజకీయ నేతల ప్రచార సరళి, సమావేశాలు, ర్యాలీలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు వీడియో తీసి ఎన్నికల అధికారులకు పంపించే విధులను వీడియో సర్వైలెన్స్ టీమ్ చూసుకుంటుంది. ఆయా వీడియోల ఆధారంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనను గుర్తించే పనిలో వీడియో వ్యూయింగ్ టీమ్ నిమగ్నమై ఉంటుంది. అలాగే నియోజకవర్గంలో బ్యానర్లు, వాల్‌పోస్టర్లు లేకుండా చేయడంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్‌ది ప్రధానపాత్ర.

సాక్షి: ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు తీసుకోవడం ఎలా ?

ఆర్వో: పార్టీల నేతలు మా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండానే 'సువిధ' యాప్ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆయా దరఖాస్తులను మొదట ఏసీపీ పరిశీలించి సంబంధిత ఎస్‌హెచ్‌ఓకు పంపుతారు. ఆయన అన్ని కోణాల్లో పరిశీలించి అనుమతి ఇవ్వవచ్చని నిర్ధారించాక మళ్లీ యాప్ లోనే ఏసీపీకి పంపిస్తారు. అక్కడి నుంచి ఆర్వోకు వస్తుంది. ఆర్వో ఆమోద ముద్ర వేశాక యాప్‌లోనే అనుమతి పత్రాన్ని ఉంచుతారు. రాజకీయ నాయకులు ఆ పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఒకవేళ ఒకే సమయంలో, ఒకే ప్రాంతంలో రెండు అంతకంటే పార్టీలు ర్యాలీలు నిర్వహించేలా దరఖాస్తులు వచ్చాయంటే ముందుగా ఎవరు దరఖాస్తు చేసుకున్నారో వారికి ఇవ్వడం జరుగుతుంది. మిగతా వారికి వేరే సమయం కేటాయిస్తాం.

జంగ్ తెలంగాణ 2023

సాక్షి: ఓటు హక్కు నమోదు చేసుకునే అవకాశం ఉందా?

ఆర్వో: 18 ఏళ్లు నిండి కొత్తగా ఓటరు నమోదు చేసుకునేవారు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే ఓటరు జాబితాలో తమ పేర్లు మరోసారి పరిశీలించుకోవాలి.

సాక్షి: అభ్యర్థుల వ్యయం గణన ఎప్పటి నుంచి మొదలవుతుంది?

ఆర్వో: అభ్యర్థుల ఎన్నికల వ్యయం రూ.40 లక్షలు. ఇందుకోసం ప్రత్యేక అకౌంట్ తెరవాల్సి ఉంటుంది. నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థుల వ్యయ గణన మొదలవుతుంది. అప్పటివరకు చేసే కార్యక్రమాల వ్యయం పార్టీ అకౌంట్‌లో లెక్కిస్తారు.

సాక్షి: స్థానికంగా ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలంటే ఎలా?

ఆర్వో: డబ్బు పంపిణీ, ఇతరత్రా ఫిర్యాదులపై సీ విజిల్ (సీవీజీఐఎల్) యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం



బీఆర్ఎస్‌లో చేరిన సుప్రభాత్‌నగర్‌కు చెందిన యువకులు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం కైవసం చేసుకుని హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి ఆధ్వర్యంలో అమీర్‌పేట డివిజన్ సుప్రభాత్‌నగర్‌కు చెందిన రాజేష్, హరీష్ నాయకత్వంలో పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిచిందన్నారు. కేసీఆర్ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో కిరణ్‌కుమార్, శ్రీనివాసనాయుడు, వర్మ, మోహన్, ఆది కేశవనాయుడు, శ్రవణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో అశోక్ యాదవ్, సంతోష్, జిత్తు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దు..

ఎన్నికల నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులను గురిచేయడం సరికాదని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయడంలో తప్పు లేదని, నిబంధనల పేరు చెప్పి వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. నగరానికి చెందిన స్వర్ణకారులే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడి జ్యువెలరీ వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారి పట్ల నిబంధనల వంకతో అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వారు ఆందోళనకు గురవుతున్నారన్నారు. వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

లాస్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మంత్రి తలసాని
- నియోజకవర్గ ముఖ్య నేతలకు దిశా నిర్దేశం



మంత్రి తలసానితో సమావేశమైన లాస్య నందిత

కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ గా మంత్రి తలసానిని ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం బోర్డు మాజీ సభ్యులు, ఇతర ముఖ్య నేతలతో కలిసి లాస్య నందిత మంత్రిని వెస్ట్ మారేడ్ పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎంతోకృషి చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విశేష సేవలు అందించారని కొనియాడారు. సాయన్న సేవలకు గుర్తింపు గా ఆయన కుమార్తె లాస్య నందితకు ముఖ్యమంత్రి, పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారని చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గం అత్యధిక శాతం ఆర్మీ పరిధిలో ఉన్నప్పటికీ సాయన్న ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. లాస్య నందిత విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్ రూమ్ ఏర్పాటు, పాదయాత్రలు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధించి కార్యాచరణను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. శనివారం పార్టీ ముఖ్య నేతలతో మరోసారి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

లాస్య గెలుపు ఖాయం..

ప్రజలందరి దీవెనలతో లాస్య నందిత గెలుపు తథ్యమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గులాబీ శ్రేణులంతా సమష్టి కృషి చేసి, లాస్య నందితను గెలిపించుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ, శ్యాంకుమార్, లోకనాథం, సీనియర్ నాయకులు నివేదిత, ఆకుల హరికృష్ణ టీఎస్ శ్రీనివాస్, సంతోష్ యాదవ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల పేరుతో వేధిస్తున్నారు

- జ్యువెలరీ షాప్‌ల యజమానుల ఆందోళన..
- దుకాణాలు బంద్ చేసి నిరసన...
- వ్యాపారులను వేధించడం తగదు: మంత్రి తలసాని



మాట్లాడుతున్న మంత్రి తలసాని

బన్సీలాల్‌పేట్: ఎన్నికల నిబంధనల పేరుతో పోలీసులు తమను వేధింపులకు గురి చేస్తున్నారంటూ సికింద్రాబాద్ మోండా పాట్ మార్కెట్ జువెలరీ యజమానులు శుక్రవారం ఆందోళనకు దిగారు. షాపులు మూసివేసి షాపుల ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యాపార వ్యవహారాల్లో భాగంగా తమ పని వాళ్లు ఒక షాపు నుంచి మరో షాప్‌నకు ...అదే విధంగా బంగారం ధర్మకాంట వేయడానికి తీసుకెళ్తున్నా పోలీసులు మాటువేసి పట్టుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని అడిగితే ఎన్నికల నిబంధనలు అంటూ చెబుతున్నారన్నారు. గురువారం ఇదే తరహాలో పట్టుకున్న బంగారం కోసం పోలీసులకు రూ. 20వేలు చెల్లించామని వ్యాపారులు వాపోయారు.

వ్యాపారులను వేధించొద్దు:

ఎన్నికల నిబంధనల పేరిట వ్యాపారులను వేధించరాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీసులకు సూచించారు. పాట్ మార్కెట్ లో వ్యాపారులు ఆందోళన చేస్తున్నారనే సమాచారంతో అక్కడికి చేరుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని ఉద్దేశించి మాట్లాడారు. వ్యాపారులను ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్న పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల నియామళి పేరిట వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని హితవు పలికారు. ఈ విషయమై తాను ఉన్నతాధికారులతో మాట్లాడుతానని తెలిపారు.

ఓయూ లేడీస్ హాస్టల్ మెస్ మూసివేత



ఓయూలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థినులు

ఉస్మానియా యూనివర్సిటీ: దసరా సెలవుల కారణంగా ఓయూ క్యాంపస్‌లోని పీహెచ్‌డీ లేడీస్ హాస్టల్స్ మెస్‌ను శుక్రవారం మూసివేశారు. ఇందుకు నిరసనగా విద్యార్థినులు హాస్టల్ ఎదుట రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌డీ పరిశోధనలు, వివిధ పరీక్షలు ఉన్నందున మెస్‌లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళన కారణంగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఓయూ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

బైక్ దొంగ అరెస్ట్

రసూల్‌పురా: ద్విచక్ర వాహన దొంగను సీసీఎస్, ప్రత్యేక జోనల్ క్రైమ్ టీమ్ అదుపులోకి తీసుకుని బొల్లారం పోలీసులకు అప్పగించారు. సీఐ శ్రీనివాస్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కౌకూర్‌కు చెందిన ఎస్‌కే. జహంగీర్ ఓ బైక్‌ను దొంగిలించి రాంకోఠిలో విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జహంగీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బైక్ స్వాధీనం చేసుకుని బొల్లారం పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బిజినెస్ దాండియా ఈవెంట్‌లకు రంగం సిద్ధం

- ఓల్డ్ గ్రాంట్ బంగళాల్లో ఏర్పాటుకు సన్నాహాలు
- కుదరదంటున్న రక్షణ శాఖ అధికారులు
- నోటీసులు జారీ చేస్తామని స్పష్టీకరణ

కంటోన్మెంట్: రక్షణ శాఖ పరిధిలోని ఓల్డ్ గ్రాంట్ బంగళాల్లో అక్రమ వ్యాపారాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. దసరా శరన్నవ రాత్రులను పురస్కరించుకుని కంటోన్మెంట్‌లోని పలు బంగళాల్లో భారీ స్థాయిలో దాండియా ఉత్సవాలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే పెద్ద సంఖ్యలో టికెట్‌లు కూడా విక్రయించారు. అయితే రక్షణ శాఖ నిబంధనల మేరకు బీ–3 కేటగిరికి చెందిన రక్షణ స్థలాల్లో కమర్షియల్ ఈవెంట్‌లు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వరు. ఇదే కారణంతో కొన్నేళ్ల క్రితమే నిర్వాహకులకు నోటీసులు ఇవ్వడంతో కంటోన్మెంట్‌లో దాండియా ఉత్సవాలు నిలిచిపోయాయి. పలు బంగళాల యజమానులకు న్యూసెన్స్ నోటీసులు జారీ చేశారు. తాజాగా కరోనా అనంతరం గతేడాది నుంచి మళ్లీ దాండియా ఉత్సవాలు మొదలయ్యాయి. అయితే గతేడాది ఓ బంగళాలో కొనసాగుతున్న ఉత్సవాలను బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కేశవరెడ్డితో పాటు స్థానికులు అడ్డుకున్నారు. తాజాగా బోయిన్‌పల్లి, బాలంరాయి, సిఖ్ విలేజ్‌లోని మూడు ఓల్డ్ గ్రాంట్ బంగళాల్లో దాండియా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారులు నోటీసులు చేశారు. అనుమతి లేకుండా కమర్షియల్ ఈవెంట్‌లు నిర్వహించే వారికి నోటీసులు జారీ చేస్తామని సికింద్రాబాద్ సర్కిల్ డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్ భూపతి రోహిత్ పేర్కొన్నారు. త్వరలోనే కంటోన్మెంట్ పరిధిలోని ఓల్డ్ గ్రాంట్ బంగళాల్లో అక్రమ వ్యాపారాలను పూర్తిస్థాయిలో నిలిపివేయిస్తామని ఆయన స్పష్టం చేశారు.



కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం

జెక్‌కాలనీలో నేటి నుంచి బతుకమ్మ ఉత్సవాలు

- 22 వరకు రోజుకో రోడ్డులో నిర్వహణ..
- ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

సనత్‌నగర్: తెలంగాణ సంప్రదాయ ప్రతీక బతుకమ్మ వేడుకలను జెక్‌కాలనీలో ఘనంగా నిర్వహించనున్నట్లు బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 14 నుంచి 22వ వరకు రోజుకో రోడ్డులో అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవాల్లో కాలనీ మహిళలందరూ భాగస్వాములు కావాలని కోరారు. జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చింతిరెడ్డి ప్రభతో కలిసి కమిటీ ప్రధాన కార్యదర్శి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ శుక్రవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వివరాలు వెల్లడించారు. మొదటి రోజు శనివారం కాలనీ రెండో వీధిలోని అనంతరెడ్డి బంగ్లా వద్ద, 15న నార్త్ స్ట్రీట్‌లోని వనమాల రెసిడెన్సీ, 16న సౌత్ రోడ్డులోని వైష్ణవి సన్‌రైజ్ అపార్ట్‌మెంట్, 17న రోడ్డునెంబర్–1లోని ఎస్‌వీఎస్ఎస్ అపార్ట్‌మెంట్, 18న మూడో రోడ్డులోని గోల్డెన్ గ్లూజెమ్ అపార్ట్‌మెంట్, 20న గాంధీ విగ్రహం సమీపంలోని వాసవీ సెంట్రల్ కోర్టు, 22న ఆదివారం సాయంత్రం 6 గంటలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద బతుకమ్మ చౌరస్తాలో సద్దుల బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తామన్నారు. ఆ రోజు సంప్రదాయబద్ధంగా ప్రకృతి పూలతో పేర్చిన అందమైన బతుకమ్మలను ఎంపిక చేసి మహిళలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన వారికి పట్టు చీరలు, పాల్గొన్నవారికి ప్రత్యేక బహుమతులను అందజేస్తామన్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులు వీరే..

ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శిగా అన్నపూర్ణ, ఉపాధ్యక్షులుగా ఆదిలక్ష్మీదేవి, కేవీ రమణమ్మ, భాగ్యలత, విజయలక్ష్మీ, వాణి తదితరులతో పాటు సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మరికొందరు సభ్యులు నియమితులయ్యారు.

కంటోన్మెంట్ టికెట్ మాదిగలకు కేటాయించాలి



మాట్లాడుతున్న ఇటుక శ్రీ కిషన్

రసూల్‌పురా: కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వు స్థానాన్ని మాదిగలకే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ కన్వీనర్ ఇటుక శ్రీ కిషన్ మాదిగ అన్నారు.శుక్రవారం ఆయన బాలంరాయిలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందితకు కేటాయించిన నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీలు కూడా టికెట్ కేటాయించే విషయంలో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనాభా పరంగా అధికంగా ఉన్న మాదిగలకు ప్రధాన పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. మాదిగలకు అన్యాయం చేస్తే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో దళితబంధు పథకం అమలులో సైతం మాదిగలకు అన్యాయం జరిగిందని మాలలకే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. త్వరలో నియోజకవర్గంలో పార్టీల కతీతంగా మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

ఓయూ న్యాయకళాశాలలో ఘనంగా ట్రెడిషనల్ డే

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ న్యాయకళాశాలలో ట్రెడిషనల్ డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. అధ్యాపకులతో కలసి ఆటపాటలతో బతుకమ్మను నిర్వహించారు.

ఆరు హామీలపై కాంగ్రెస్ ప్రచారం

చిలకలగూడ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ డేటా అండ్ టెక్నాలజీ జాతీయ సమన్వయకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీపక్‌జాన్ మెట్టుగూడ డివిజన్ చింతబావిలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. టీపీసీసీ ప్రకటించిన ఆరు హామీలపై స్థానికులకు అవగాహన కల్పించి, ఆయా హామీలను అమలు చేస్తే ప్రజలకు ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణతోపాటు సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్, శేఖర్, బషీర్, రజనీ కాంత్, షరీఫ్, అజీజ్, మెహమూద్, నజీర్, ఇలియాస్‌లతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మార్పు సాధ్యం



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నీలిమ

బన్సిలాల్‌పేట్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు వస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ అన్నారు. బన్సీలాల్‌పేట డివిజన్, న్యూ బోయిగూడ బస్తీలో శుక్రవారం ఆరు గ్యారెంటీపై ఇంటింటికి అభయ హస్తం పేరుతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

కంటోన్మెంట్‌లో బీజేపీ గెలుపు ఖాయం



ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో పాల్గొన్న సుష్మిత తదితరులు

రసూల్‌పురా: అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని పార్టీ నాయకురాలు సుష్మిత శంకర్రావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని బాలంరాయిలో ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో భాగంగా ఆమె మహిళలకు బొట్టు పెడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ వివక్ష కారణంగా కంటోన్మెంట్‌లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఎనిమిది మంది బోర్డు సభ్యులు అధికార పార్టీలో ఉన్నప్పటికి ప్రజా సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బీజేపీ కోర్టును ఆశ్రయించడంతో గత్యంతరం లేక ఉచిత మంచినీటి పథకం, టీపీటీ చార్జీలు విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కనకరాజు దయానంద్, మహిళా నాయకులు భాగ్యలక్ష్మి, అనురాధ, వినోద, రేఖ, ఓం ప్రకాష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.